LVPEI
So that all may see
LV Prasad Eye Institute

# వార్తలు @
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

ఏప్రిల్ 2020

మన జీవితకాలంలో ఆరోగ్య సంరక్షణకు అతి పెద్ద సవాలుగా నిలిచిన **కరోనావైరస్** బెదిరింపును ఎదుర్కొనడానికి ప్రపంచమంతా ఒక యుద్ధం చేస్తున్నది. మా సాధారణ సేవలన్నిటినీ రద్దుచేసినప్పటికీ, అదే అంకితభావంతో మరియు నిబద్ధతతో మా రోగులకు అత్యవసర సంరక్షణను మరియు టెలీకన్సల్టేషన్ అందించడాన్ని మేము కొనసాగిస్తున్నాము. నగర ఆసుపత్రులలో నవజాత శిశువులకు ఆర్వోపీ (రెటినోపతి ఆఫ్ ప్రీమెచ్యూరిటీ – ప్రసవతేదీకన్నా ముందే జన్మించిన శిశువులలో శాశ్వత దృష్టి హానికి దారితీయగల ఒక స్థితి) పరీక్షలు కొనసాగుతున్నాయి. మేము ప్రస్తుతం అందిస్తున్న సంరక్షణలోని ప్రతి ఒక్క స్థాయిలో అవసరమైన అన్ని ముందుజాగ్రత్తలూ తీసుకుంటున్నాము. మనమందరం కలిసి ఈ క్లిష్ట సమయాలను దాటగలమని, దీనినుంచి కొన్ని అతి ముఖ్యమైన పాఠాలతో బయటకు వస్తామని మేము ఆశిస్తున్నాము. అంతేకాక, మా తరువాతి వార్తాలేఖ వెలువడే సమయానికి ప్రస్తుత సంక్షోభం కొంత నియంత్రణలోనికి వస్తుందనికూడా ఆశిస్తున్నాము. అప్పటివరకూ, #సురక్షితంగా ఇంటివద్ద ఉండండి #శృంఖలను భంగంచెయ్యండి #వ్యాప్తిని అరికట్టండి.

## తక్కువ ధర, తేలికగా తయారుచేయగల, దేశీయ సురక్షిత ఫేస్ మాస్కులు



మార్చి 22వ తేదీ ఎల్విపిఇఐ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ సాయంత్రం 5 గంటల క్లాప్ ఎల్విపిఇఐ వైద్యులు మరియు ప్రథమ శ్రేణి సిబ్బందికొరకు సురక్షిత ఫేస్ మాస్కుల పంపిణీని జరుపుకోవడానికి నిర్వహించబడింది. సందీప్ వెంపటి నేతృత్వంలోని బృందం 4 గంటలలో ఒక ప్రోటోటైప్ తయారుచేసి, అదేరోజు సాయంత్రానికి ఒక ఉత్పాదక రూపాన్ని తయారుచేసి, మరుసటిరోజు విక్రేతలను సంప్రదించారు. 48 గంటలలోపలే 1 డాలరుకు తక్కువగా ఉత్పాదన ధర ఉండే వస్తువు డిజైన్ ఉపయోగానికి తయారయింది. దీని ఓపెన్-సోర్స్ ఫైల్ సుదూరంగా మరియు విస్తారంగా ఇతర సంస్థలతో పంచుకోబడుతున్నది.

Video Tutorial

## పురస్కారాలు మరియు గౌరవాలు




దృష్టి పునరుద్ధరణ దిశలో సంస్థ చేసిన ప్రత్యేకమైన అమూల్యమైన పరిశోధనకై ఎల్విపిఇఐ ప్రతిష్టాత్మక **సాన్ఫోర్డ్ అండ్ సూసన్ గ్రీన్‌బెర్గ్ ఔట్‌స్టాండింగ్ అఛీవ్‌మెంట్ బహుమతి**తో సత్కరించబడింది. ఇది 'ఎండ్ బ్లైండ్‌నెస్ బై 20/20' ఉద్యమంలో భాగం. ఎల్విపిఇఐ ఈ పురస్కారాన్ని అరవింద్ ఐ కేర్ సిస్టంతో పంచుకుంటున్నది.



**డా గుళ్ళపల్లి రావు:**

కటక్‌లోని ఎస్‌సిబి వైద్య కళాశాల మరియు ఆసుపత్రిని ఒక అంతర్జాతీయ స్థాయి సంస్థగా రూపొందించడానికి ఏర్పాటుచేయబడిన ఉన్నత సలహా బృందంలో ఒడిషా ముఖ్యమంత్రి గౌరవనీయ నవీన్ పట్నాయక్‌చే నియమించబడ్డారు.

More



**డా రోహిత్ ఖన్నా:**

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో నేత్ర సంరక్షణ మరియు శిక్షణను అభివృద్ధిచేయడంలో ఆయన గణనీయమైన కృషికై ఎపిఏవో అత్యుత్తమ సేవలో అంధత్వ నివారణ అవార్డు 2020 కోసం ఎంపికయ్యారు.

అదనంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యూహెచ్ఓ) నేత్ర సంరక్షణా జోక్యాలకొరకు రూపొందించిన సాంకేతిక సలహా బృందంలో చేరడానికి ఆయన నియమితులయ్యారు.

More



సామాజిక ఆరోగ్యరంగంలో డా శ్రీనివాస్ మర్మముల కృషికి గుర్తింపుగా ఆప్టోమెట్రీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆయనకు 2019 ఎస్సిలార్ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

More



డా ఇందర్జిత్ కౌర్ వద్ద పీహెచ్ డి విద్యార్థి ప్రేరణ కులశ్రేష్ఠ పరిశోధనా ప్రాజెక్ట్ 'రోల్ ఆఫ్ మిర్న ఇన్ నాన్-ఇన్ఫెక్షస్ యూవిఐటిస్ పాథోజెనెసిస్' కు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎంఆర్) సీనియర్ రిసెర్చ్ ఫెల్లోషిప్ ప్రదానం చేయబడింది.

More



సమాజ ఆధారిత పునరావాస కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బి జ్యోతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో దృష్టి వైకల్యం ఉన్న ప్రజలకు ఆమె చేసిన విశిష్ట సేవలకొరకు తెలంగాణా ప్రభుత్వం సత్కరించింది.



ఎల్విపిఇఐలోని హైదరాబాద్ మరియు కిస్మత్‌పూర్ ప్రాంగణాలు; కొత్తూర్ మరియు సిద్ధిపేట ద్వితీయశ్రేణి ప్రాంగణాలు తెలంగాణా ప్రభుత్వ ఉద్యానవన విభాగంనుంచి ఉత్తమ ఉద్యానవనం పురస్కారాలను అందుకున్నాయి.



## గ్రాంటుల ప్రదానం

ఈ క్రిందివారికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎంఆర్) గ్రాంటుల ప్రదానం చేసారు:

- డా జోవితా జోసఫ్; ప్రాజెక్ట్: ఇమ్యునోమాడ్యులేషన్ యాజ్ ఎన్ అడ్జంక్టివ్ థెరపీ ఫర్ ది ట్రీట్‌మెంట్ ఇన్ ఫంగల్ ఎండోఫ్థాల్మిటిస్; సహ-ప్రధాన పరిశోధకులు: డా వివేక్ దవే
- డా వివేక్ సింగ్ మరియు డా సాయన్ బసు; ప్రాజెక్ట్: థెరపటిక్ పొటెన్షియల్ ఆఫ్ డీసెల్యులరైజ్డ్ కార్నియా మాట్రిక్స్ (డిసిఎం) హైడ్రోజెల్ ఫర్ కార్నియల్ స్కార్స్ అండ్ స్ట్రోమల్ రిప్లేస్‌మెంట్ ఇన్ ట్రామా కండిషన్స్: ప్రీక్లినికల్ స్టడీ; ప్రాజెక్ట్‌లో ఇతర ప్రధాన పరిశోధకులుకూడా ఉన్నారు.
- డా సచిన్ శుక్లా; ప్రాజెక్ట్: అడల్ట్ మెసెన్కిమల్ స్టెమ్ సెల్స్ యాజ్ అడ్జంక్టివ్ థెరపీ ఫర్ బాక్టీరియల్ కెరాటిటిస్: ఎ నావెల్ అప్రోచ్ టు ట్రీట్ కార్నియల్ ఇన్ఫెక్షన్స్; సహ-ప్రధాన పరిశోధకులు: డా భూపేష్ బగ్గా మరియు డా జోవితా జోసఫ్

## శిక్షణ

- ఎల్విపిఇఐ రెసిడెంట్లు మరియు ఫెల్లోలు తమ వైద్య నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి ఒక అభ్యాస మరియు పరిశీలనా నైపుణ్యాల వర్క్‌షాప్ నిర్వహించారు.
- ఎల్విపిఇఐ మేనేజ్‌మెంట్ బృందానికి నిర్వహించిన నాయకత్వ వర్క్‌షాప్ లో కోర్స్ ఫాకల్టీగా ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ప్రొఫెసర్ డివిఆర్ శేషాద్రి వచ్చారు.

## కార్యక్రమాలు మరియు వార్తలు

- తెలంగాణా మరియు ఒడిషా రాష్ట్రాలలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనకు ఎంపానెల్ చేయబడిన సంస్థలలో వరుసక్రమంలో ఎల్విపిఇఐ హైదరాబాద్ మరియు భువనేశ్వర్ మొట్టమొదటివి.
- గ్లకోమా అవగాహనా వారంలో భాగంగా సామాజిక మాధ్యమాలు, రేడియో ప్రసంగాలు మరియు టీవీ ఇంటర్వ్యూలద్వారా గ్లకోమా త్వరిత గుర్తింపు మరియు చికిత్సగురించి అవగాహన కల్పించారు. దక్షిణ ఆఫ్రికా మోన్రోవియాలోని లైబీరియా ఐ సెంటర్ ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నది.

## లైబీరియా ఐ సెంటర్: తెస్తున్న చిరునవ్వులు, మారుస్తున్న జీవితాలు



మొదటి బెంచీలో కూర్చున్నాగానీ 14 ఏళ్ల మారన్ డేవిస్ స్కూల్లో బోర్డునుంచి నోట్సు రాసుకోలేకపోయేది. ఆమె చూపు మెరుగుపడటానికి ఆమెకు ప్రత్యేకమైన చుక్కలమందు అవసరమని ఆమె తల్లి నమ్మకం. 20 ఏళ్ల జేకబ్ జర్బోయి దృష్టి సమస్యవలన స్కూలు వెళ్ళడం మానివేయవలసి వచ్చింది. కళ్ళద్దాలు పెట్టుకోవాలని సూచించినా, తన సమస్య మరింత తీవ్రమవుతుందని భయపడి అతను వాటిని పెట్టుకోడానికి నిరాకరించాడు. 11 ఏళ్ల లిండా నాడొర్ స్పష్టంగా చూడలేకపోవడంవలన స్కూలు మానివేసింది. కానీ ఇప్పుడు అంతా మారింది. ఒక సామాన్యమైన కళ్ళజోడు అంతా మార్చింది. లిండా స్కూలుకు తిరిగివచ్చింది, మారన్ నోట్సు కాపీ చేసుకోవడంలో ఏ ఇబ్బందీ పడటంలేదు, కళ్ళద్దాలు వాడటం తన చూపును మెరుగుపరుస్తుందని జేకబ్ ఎట్టకేలకు ఒప్పుకున్నాడు. పశ్చిమ ఆఫ్రికా మోన్రోవియాలోని జాన్ ఎఫ్ కెన్నెడీ మెమోరియల్ మెడికల్ సెంటర్లో ఉన్న లైబీరియా ఐ సెంటర్లో అందిస్తున్న సేవల ద్వారా జీవితాలలో సానుకూలంగా ప్రభావితమైన వీరిలాగే ఇంకా చాలామంది ఉన్నారు. 2017లో ప్రారంభమైన, ఎల్విపిఇఐ యాజమాన్యంలోని ఈ కేంద్రం ప్రత్యేక నేత్ర సంరక్షణా సేవలను అందిస్తున్నది మరియు అనేక సామాజిక విస్తరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. దీర్ఘకాల స్థిరత్వానికై డాక్టర్లు, విజన్ టెక్నీషియన్లు, నర్సులు మొదలైన అన్ని శ్రేణుల నేత్ర సంరక్షణా నిపుణుల శిక్షణపై కూడా దృష్టి సారిస్తున్నారు. లైబీరియా దేశస్థులు అధికంగా ఉన్న బృందం అంకితభావంతో చేస్తున్న కృషి ఈ దేశం మరియు పరిసర ప్రాంతాలలోని ప్రజలకు నాణ్యమైన నేత్ర సంరక్షణను సరసమైన ధరలో అందుబాటులోనికి తీసుకువస్తున్నారు.

Served over 28.48 million (2crore 84 lakh) people, over 50% of them entirely free of cost, irrespective of the complexity of care needed.

Your support will help us reach many more in need.

Make a donation

Save Vision
Save Life
Save Tax